1. రంగరాజన్ కమిటీ, 2014 ప్రకారం కింది వాటిలో ఏయే తలసరి వ్యయాల ఆధారంగా దారిద్ర్య రేఖను నిర్వచించడం జరిగింది ?

(a) గ్రామీణ ప్రాంతాలలో రూ. 52, పట్టణ ప్రాంతాలలో రూ. 67

(b) గ్రామీణ ప్రాంతాలలో రూ. 42, పట్టణ ప్రాంతాలలో రూ. 57

(c) గ్రామీణ ప్రాంతాలలో రూ. 32, పట్టణ ప్రాంతాలలో రూ. 47

(d) గ్రామీణ ప్రాంతాలలో రూ. 22, పట్టణ ప్రాంతాలలో రూ. 37

Correct Choice: (**c**)

2. జీవించడానికి సంబంధించి ప్రజల జీవన ప్రమాణం కనీస స్థాయికి మించి ఉన్నప్పుడు అధిక ఆదాయాలు గల ప్రజలతో పోల్చినప్పుడు అల్ప ఆదాయాలు గల వారు కింది వాటిలో ఏ స్థితిలో ఉంటారు ?

(a) నిరపేక్ష పేదరికం

(b) సాపేక్ష పేదరికం

(c) గ్రామీణ పేదరికం

(d) విస్తృత పేదరికం

Correct Choice: (**b**)

3. " జాతీయ ఆహార భద్రతా చట్టం 2013" కింద ఏ ప్రభుత్వ కార్యక్రమాలు/పథకాలు వర్తింపచేయబడతాయి ?

a. మధ్యాహ్న భోజన పథకం

b. సమీకృత బాలల అభివృద్ధి పథకం

c. ప్రజా పంపిణీ వ్యవస్థ

d. బఫర్ స్టాక్ మేనేజ్ మెంట్

(a) a, b&C

(b) b, c&d

(c) c, d&a

(d) da&b

Correct Choice: (**a**)

4. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి సంబంధించిన కింది వ్యాఖ్యలను గమనించండి ;

a. ఒక సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధిని కల్పించాలి.

b. మహిళ, పురుష కూలీలకు సమాన వేతన రేటును చెల్లించాలి.

c. ఈ పథక లబ్ధిదారుల్లో మూడవ వంతు కూలీలు స్త్రీలై ఉండాలి.

d. దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న ప్రజలకు మాత్రమే ఉపాధిని కల్పించాలి. పై వ్యాఖ్యలలో ఈ చట్టానికి సంబంధించి ఏవి సరైనవి ?

(a) a,b&C

(b) b, c&d

(c) c, d&a

(d) d,a&b

Correct Choice: (**a**)

5. ఒక దేశం మాంద్య పరిస్థితిలోకి ప్రవేశించినప్పుడు చాలా ఉపాధి అవకాశాలు కోల్పోతుంది. కింది వాటిలో అటువంటి పరిస్థితి ఏది?

(a) సంఘృష్ట (ఘర్షణ) నిరుద్యోగిత

(b) చక్రీయ నిరుద్యోగిత

(c) రుతు సంబంధ నిరుద్యోగిత

(d) ప్రచ్ఛన్న నిరుద్యోగిత

Correct Choice: (**b**)

6. కింది వాటిలో సాపేక్ష పేదరికాన్ని లెక్కించే పద్ధతి ఏది ?

(a) దారిద్ర్య రేఖ

(b) లారెంజ్ రేఖ

(c) ఉదాసీనతా రేఖ

(d) గిఫెన్ వైపరీత్యాం

Correct Choice: (**b**)

7. గ్రామీణ భారతదేశ దారిద్ర్య రేఖను నిర్వచించాలంటే నెలసరి తలసరి వ్యయ తరగతిని మధ్యస్థ బిందువుగా భావిస్తే గ్రామీణ ప్రాంతంలో ఒక రోజుకు ఒక వ్యక్తికి ఎన్ని క్యాలరీల పౌష్టిక ఆహారం అవసరం అవుతుంది ?

(a) ఒక వ్యక్తికి 2,400 క్యాలరీలు

(b) ఒక వ్యక్తికి 2,300 క్యాలరీలు

(c) ఒక వ్యక్తికి 2,200 క్యా లరీలు

(d) ఒక వ్యక్తికి 2,100 క్యాలరీలు

Correct Choice: (**a**)

8. ఇష్టపడి, పనికోసం ప్రయత్నం చేసి సంవత్సరంలో అధిక కాలం ఖాళీగా ఉండే వ్యక్తిని ఏమంటారు ?

(a) వారపరమైన స్థితి గల నిరుద్యోగి

(b) రోజువారీ స్థితి గల నిరుద్యోగి

(c) సాధారణ స్థితి గల నిరుద్యోగి

(d) ప్రామాణిక స్థితి గల నిరుద్యోగి

Correct Choice: (**c**)

9. ఒక వ్యక్తి యొక్క ఉపాంత ఉత్పాదకత శూన్యంగా ఉండే పరిస్థితిని లేదా ఒక పనిలో ఆవసరమయ్యే శ్రామికుల కంటే ఎక్కువ మంది పనిచేసే స్థితిని ఏమంటారు ?

(a) ప్రచ్ఛన్న నిరుద్యోగిత

(b) సంఘృష్ట (ఘర్షణ) నిరుద్యోగిత

(c) బహిరంగ నిరుద్యోగిత

(d) రుతుపరమైన నిరుద్యోగిత

Correct Choice: (**a**)

10. శ్రామికులకు పని దొరుకుతుంది కాని వారి శక్తి సామర్థ్యాలు అభిలషణీయమైన రీతిలో ఉపయోగింపబడవు. కింది వాటిలో ఇటువంటి స్థితిని ఏమంటారు ?

(a) అల్పోద్యోగిత

(b) బహిరంగ నిరుద్యోగిత

(c) రుతు సంబంధ నిరుద్యోగిత

(d) సంప్రదాయ నిరుద్యోగిత

Correct Choice: (**a**)

11. అమలులో ఉన్న వేతన రేటు దగ్గర పని చేయాలనే కోరికతో పాటు శక్తి సామర్థ్యాలు ఉన్న ప్రజలకు ఉపాధి అవకాశాలు లభ్యం కావడాన్ని (కింది వాటిలో) ఏమంటారు?

(a) స్వయం - ఉపాధి

(b) పునరుద్యోగిత

(c) సంపూర్ణోద్యోగిత

(d) ఆనుద్యోగిత

Correct Choice: (**c**)

12. కింది వాటిలో ఏ భారత రాష్ట్రం ఎక్కువ శాతం బీదలను / పేదలను కలిగి ఉన్నది?

(a) ఆంధ్రప్రదేశ్

(b) గుజరాత్

(c) మధ్య ప్రదేశ్

(d) ఒడిశా

Correct Choice: (**d**)

13. కింది జతలను గమనించండి :

| ప్రణాళిక | కాలం |
|---|---|
| a. రెండవ పంచవర్ష ప్రణాళిక | 1956–1961 |
| b. మూడవ పంచవర్ష ప్రణాళిక | 1961–1966 |
| c. నాల్గవ పంచవర్ష ప్రణాళిక | 1966–1971 |
| d. మొదటి పంచవర్ష ప్రణాళిక – | 1951–1956 |

పై జతలలో ఏవి సమ ఉజీగా (సరిపోయినవిగా) ఉన్నాయి ?

(a) a,b& C

(b) b, c &d

(c) c, d&a

(d) d, a&b

Correct Choice: (**d**)

14. కింది జతలను గమనించండి ?

| పంచవర్ష ప్రణాళిక | ప్రధాన లక్ష్యం |
|---|---|
| a. మొదటి పంచవర్ష ప్రణాళిక | వ్యవసాయ రంగం |
| b. రెండవ పంచవర్ష ప్రణాళిక | పారిశ్రామిక రంగం |
| c. పదకొండవ పంచవర్ష ప్రణాళిక | సమ్మిళిత వృధ్ధి |
| d. మూడవ పంచవర్ష ప్రణాళిక | స్థిరత్వంతో కూడిన వృధ్ధి |

పై జతలలో ఏవి సమ ఉజీగా (సరిపోయినవి) ఉన్నాయి?

(a) a, b&c

(b) b, c&d

(c) c, d&a

(d) d, a&b

Correct Choice: (**a**)

15. ఐదవ పంచవర్ష ప్రణాళిక సాధించదలచిన ప్రధాన ఉద్దేశాలు ఏవి?

(a) స్థిరత్వం, వృద్ధి

(b) సామాజిక న్యాయంతో కూడిన వృద్ధి, సమసత్వం

(c) సమ్మిళిత వృద్ధి, జీవన ప్రమాణాల పెంపు

(d) పేదరిక నిర్మూలన, స్వయం సమృద్ధి సాధన

Correct Choice: (**d**)

16. అన్ని అభివృద్ధి ప్రయత్నాలలో మానవ అభివృద్ధిని కీలకంగా భావించి కింది వాటిలో ఏ ప్రణాళిక మానవ అభివృద్ధి లక్ష్యాన్ని సాధించాలని నిర్ణయించింది ?

(a) 5వ పంచవర్ష ప్రణాళిక

(b) 6వ పంచవర్ష ప్రణాళిక

(c) 7వ పంచవర్ష ప్రణాళిక

(d) 8వ పంచవర్ష ప్రణాళిక

Correct Choice: (**d**)

17. కింది వాటిలో ఏ ప్రణాళికా కాలంలో సగటున అత్యధికంగా 8శాతానికి పైగా వృద్ధిరేటును సాధించడం జరిగింది ?

(a) పపంచవర్ష ప్రణాళిక
(b) 8వ పంచవర్ష ప్రణాళిక
(c) 10వ పంచవర్ష ప్రణాళిక
(d) 11వ పంచవర్ష ప్రణాళిక

Correct Choice: (**d**)

18. ప్రణాళికా సంఘానికి ఎక్స్ – అఫిషియో ఛైర్‌పర్సన్ (అధ్యక్షులు) ఎవరు?

(a) కేంద్ర ఆర్థిక మంత్రి
(b) ప్రధాన మంత్రి
(c) లోకసభ స్పీకర్
(d) రిజర్వు బ్యాంకు గవర్నర్

Correct Choice: (**b**)

19. 'నీతి ఆయోగ్' అను పదంలో నీతి (NITI) అంటే ఏమిటి?

(a) నేషనల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్స్టిట్యూషన్
(b) నేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా
(c) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియా
(d) నేషనల్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా

Correct Choice: (**b**)

20. భారతదేశంలో పదకొండవ పంచవర్ష ప్రణాళికా కాలం (2007-12) లో ఆశించిన (లక్ష్యంగా పెట్టుకున్న) మరియు వాస్తవంగా సాధించిన వృద్ధి రేట్లు ఏవి ?

(a) 5% & 5.5%
(b) 7% & 9%
(c) 9% & 5%
(d) 9% & 7.5%

Correct Choice: (**d**)

21. కింది అర్థశాస్త్రవేత్తలలో ఎవరు అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం మొదటగా నిరంతర ప్రణాళికను బలపరిచారు ?

(a) అమర్త్య సేన్
(b) గున్నార్ మిర్దాల్
(c) పి.సి. మహలనోబిస్
(d) పి.ఆర్. బ్రహ్మానంద

Correct Choice: (**b**)

22. బడ్జెట్ లోటు, ద్రవ్యోల్బణం, మాంద్యం, రుణ భారం మొదలైనవి వల్ల ఏర్పడిన తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని భారతదేశం ఎదుర్కొన్న సమయంలో ఏ పంచవర్ష ప్రణాళికను ఆమోదించారు?

(a) నాల్గవ ప్రణాళిక
(b) ఆరవ ప్రణాళిక
(c) ఎనిమిదవ ప్రణాళిక
(d) తొమ్మిదవ ప్రణాళిక

Correct Choice: (**c**)

23. 15 నుంచి 20 లేదా 25 సంవత్సరాల కాల పరిమితిలో సాధించవలసిన లక్ష్యాలను నిర్ణయించుకుని, ప్రణాళికలో కొనసాగింపు (continuity) ఉండేటట్లు చేసే ప్రణాళికను ఏమంటారు ?

(a) కేంద్రీకృత ప్రణాళిక
(b) ప్రజాస్వామిక ప్రణాళిక
(c) అధీకృత ప్రణాళిక
(d) దీర్ఘదర్శి ప్రణాళిక

Correct Choice: (**d**)

24. కింది వాటిలో ఆర్థిక ప్రణాళికీకరణ లక్షణంగా ఏ ఆర్థిక వ్యవస్థ గుర్తించబడుతుంది ?

(a) పరిమిత (క్లోజ్డ్) ఆర్థిక వ్యవస్థ
(b) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ
(c) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ
(d) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ

Correct Choice: (**c**)

25. 1/70 చట్టం ప్రకారం తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించి కింది వాటిలో ఏది సరైనది ?

(a) 5 ఎకరాలకు మించిన పట్టణ భూమిని మిగులు భూమిగా పరిగణిస్తారు.
(b) 50 ఎకరాల గ్రామీణ వ్యవసాయ భూమిని మిగులు భూమిగా పరిగణిస్తారు
(c) గిరిజనుల నుంచి గిరిజనేతరులకు భూమి బదలాయింపు ఆనర్హం (చట్టబద్ధం కాదు)
(d) ఎస్.సి.లకు ఇచ్చిన చట్టబద్ధంగా బదలాయించలేని భూమిని (unassigned land) బదలాయించలేరు.

Correct Choice: (**c**)

26. తెలంగాణ సామాజిక ఆర్థిక చిత్రం 2016 (తెలంగాణ ప్రభుత్వం) ప్రకారం 2011-12 ధరలలో తలసరి ఆదాయం ఆధారంగా 2013-14 (రెండవ పునఅంచనాలు) లో తెలంగాణ ప్రాంతంలో కింది వాటిలో అతి పేదరిక జిల్లా ఏది ?

(a) మెదక్
(b) మహబూబ్ నగర్
(c) ఆదిలాబాద్
(d) వరంగల్

Correct Choice: (**c**)

27. కింది వాటిలోని ఏ తెలంగాణ తాలుకాలలో సాగునీటి కొరతను తీర్చడానికి జూరాల సాగునీటి పథకం (స్టేజ్ -I) ను ఉద్దేశించారు ?

(a) గద్వాల్, ఆలంపూర్, వనపర్తి,
(b) వనపర్తి, సిరిసిల్ల, గద్వాల్
(c) ఆలంపూర్, సంగారెడ్డి, వనపర్తి
(d) మెదక్, గద్వా ల్, ఆలంపూర్

Correct Choice: (**a**)

28. 1973 లో ఆంధ్రప్రదేశ్ నాయకులు జారిచేసిన 6 పాయింట్ల సూత్రానికి సంబంధించి కింది వాటిలో ఏ వివరణ సరైనది కాదు ?

(a) వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి.

(b) విద్యా సంస్థలలో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత.

(c) సెక్రటేరియట్ నియామకాలలో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత.

(d) సాగునీటి వనరుల అభివృద్ధి.

Correct Choice: (**c**)

29. కృష్ణా నీటి తగాదాల ట్రిబ్యునల్ (రెండవదీ) చైర్మన్ ఎవరు?

(a) ఆర్.ఎస్. బచావత్

(b) బ్రిజేష్ కుమార్

(c) జగ్ దీష్ భగవతి

(d) ఎస్. పి. శ్రీవాస్తవ

Correct Choice: (**b**)

30. తెలంగాణలో కింది వాటిలో ఏ జిల్లాల గుండా కృష్ణా నదీ పరివాహక ప్రాంతం వెళ్తుంది ?

(a) మహబూబ్ నగర్, నల్గొండ, హైదరాబాద్

(b) ఖమ్మం, ఆదిలాబాద్, నల్గొండ

(c) కరీంనగర్, నల్గొండ, హైదరాబాద్

(d) వరంగల్, మహబూబ్ నగర్, హైదరాబాద్

Correct Choice: (**a**)

31. కింది వాటిలో తెలంగాణలోని ఏ జిల్లాలో పంటల సాంద్రత అత్యధికంగా ఉంది ?

(a) మహబూబ్ నగర్

(b) నల్గొండ

(c) నిజామాబాద్

(d) కరీంనగర్

Correct Choice: (**c**)

32. భారతదేశంలో గత కొన్ని దశాబ్దాల్లో

a. జనన రేటు పెరుగుతుంది.

b. మరణ రేటు పెరుగుతుంది.

c. జనన రేటు తగ్గుతుంది.

d. మరణ రేటు తగ్గుతుంది.

ఈ కింది వాటిలో ఏది/ఏవి నిజం?

(a) a మరియు b

(b) b మరియు c

(c) c మరియు d

(d) a మరియు d

Correct Choice: (**c**)

33. తెలంగాణ ప్రాంతంలో సాగునీటి వనరులలో గొట్టపు బావుల వాటా 1956–57 లో శూన్యం కాగా 2011–12 లో దాని వాటా ఎంత శాతానికి పెరిగింది ?

(a) 43

(b) 49

(c) 33

(d) 26

Correct Choice: (**b**)

34. తెలంగాణ ప్రాంతంలో సాగునీటి వనరులలో చెరువుల వాటా 'తెలంగాణ సామాజిక ఆర్థిక చిత్రం 2016' (తెలంగాణ ప్రభుత్వం ) ప్రకారం 2014–15 లో ఎంత ఉంది ?

(a) 15.76%

(b) 12.67%

(c) 10.05%

(d) 5.62%

Correct Choice: (**d**)

35. 2015–16 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన మొత్తం బడ్జెట్ వ్యయం ఎంత ఉంటుందని అంచనా (బడ్జెట్ అంచనాలు) వేసింది ?

(a) ₹ 1,10,689 కోట్లు

(b) ₹ 1,05,689 కోట్లు

(c) ₹ 1,25,686 కోట్లు

(d) ₹ 1,15,089 కోట్లు

Correct Choice: (**d**)

36. 1969 లో నియమించబడిన వశిష్ఠ భార్గవ కమిటీ ఏ కాలపు తెలంగాణ అభివృద్ధి కొరకు బడ్జెటరీ మిగులు ఉపయోగాన్ని పరిశీలించింది ?

(a) 1–11–1955 to 31–3–1969

(b) 1–11–1956 to 31–3–1968

(c) 1–11–1954 to 31–3–1969

(d) 1–11–1956 to 31–3–1969

Correct Choice: (**b**)

37. భారతదేశంలోని భూసంస్కరణలకు సంబంధించి కింది వాటిలో ఏది ప్రధానమైన అంశం కాదు?

(a) మధ్యవర్తుల తొలగింపు

(b) కౌలుదారీ సంస్కరణలు

(c) భూకమతాల పై సీలింగ్

(d) సాగునీటి అభివృద్ధి

Correct Choice: (**d**)

38. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టం, 1950 ప్రకారం రక్షణ పొందిన కౌలుదారీ అన్ని హక్కులు ఎవరికి వర్తిస్తాయి ?

(a) చట్టరీత్యా వారసులకు చెందేవి

(b) చట్టరీత్యా వారసులకు చెందవు

(c) పునఃపరిశీలనకు అర్హమైనవి

(d) రిజర్వు చేయబడినవి

Correct Choice: (**a**)

39. జి.ఓ.ఎం.ఎస్. నెం. 971, రెవెన్యూ డిపార్ట్మెంట్, తేదీ 7-10-1969 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను గిరిజనేతరులకు కేటాయించడాన్ని, బదిలీ చేయడాన్ని నిషేధించింది ?

(a) రిజర్వ్డ్ అడవులు

(b) షెడ్యూల్డ్ ప్రాంతాలు

(c) షెడ్యూల్డ్ కాని ప్రాంతాలు

(d) పర్వత ప్రాంతాలు

Correct Choice: (**b**)

40. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి భూకమిటీ నివేదిక, 2006 ప్రకారం తెలంగాణ ప్రాంతంలో ఏ రెండు రకాల కౌలుదార్లు ఉన్నారు?

(a) మౌఖిక, రక్షిత కౌలుదార్లు

(b) ఇనాందారీ, రక్షిత కౌలుదార్లు

(c) పంటలోని భాగంతోపాటు భూమిశిస్తును చెల్లించే కౌలుదార్లు, సాధారణ కౌలుదార్లు

(d) సాధారణ, రక్షిత కౌలుదార్లు

Correct Choice: (**d**)

41. గిరిజనుల నుంచి గిరిజనేతరులు రిజిస్టర్ కాని తెల్ల పేపర్ పై లీజు పత్రాలను స్వీకరిస్తే వాటిని ఏమంటారు ?

(a) సాదా బాయినముున

(b) స్టాంప్ పేపరు

(c) ఆమ్మక పత్రం

(d) సాదా బినామీ

Correct Choice: (**a**)

42. అసాధారణ సేవలకు గాను రాజ్యం /రాచరికం/దేశం నుంచి భూమిని బహుమతిగా తీసుకున్న వ్యక్తిని (కింది వాటిలో) ఏమంటారు?

(a) జమీందారు

(b) ఇనాందారు

(c) ఫ్యూడల్ లార్డ్

(d) పట్వారీ

Correct Choice: (**b**)

43. భారత స్వాతంత్ర్యానంతరం భూసంస్కరణలపై సూచనలకు గాను మొదటి కమిటీని వేశారు. ఆ కమిటీని ఏమంటారు?

(a) పి.సి. జోషి కమిటీ

(b) జె.సి, కుమారప్ప కమిటీ

(c) బందోపాధ్యాయ కమిటీ

(d) మొరార్జీ దేశాయి కమిటీ

Correct Choice: (**b**)

44. కోనేరు రంగారావు భూమి కమిటీ, 2006 నివేదిక ప్రకారం ఒక వ్యక్తికి కేటాయించవలసిన అత్యధిక భూమి ఎంత వరకు పరిమితమై ఉండాలి ?

(a) ఒక ఎకరం తరి, 2 ఎకరాల కుష్కి భూమి

(b) 2 ఎకరాల తరి, 2 ఎకరాల కుష్కి భూమి

(c) 2 ఎకరాల తరి, 3 ఎకరాల కుష్కి భూమి

(d) 4 ఎకరాల తరి, 6 ఎకరాల కుష్కి భూమి

Correct Choice: (**a**)

45. 'హైదరాబాద్ కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టం, 1950' ప్రకారం చల్కా నేల గల కుష్కి భూమికి తెలంగాణలో కౌలుదారు చెల్లించాల్సిన అత్యధిక ఆద్దెను ఎంత నిర్ణయించారు ?

(a) భూఆదాయానికి రెండింతలు

(b) భూఆదాయానికి మూడింతలు

(c) భూఆదాయానికి నాల్గింతలు

(d) భూఆదాయానికి ఐదింతలు

Correct Choice: (**c**)

46. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) జాగీరుల రద్దు, క్రమబద్ధీకరణ చట్టం ఎప్పుడు అమలులోకి వచ్చింది ?

(a) 1458 ఫస్లీ

(b) 1158 ఫస్లీ

(c) 1358 ఫస్లీ

(d) 1258 ఫస్లీ

Correct Choice: (**c**)

47. 1946 లో హైదరాబాద్ రాష్ట్రంచే చేయబడిన గిరిజన ప్రాంతాల క్రమబద్ధీకరణ ఫస్లీ 1356 చట్టం ద్వారా అన్ని గిరిజన భూముల తగాదాలను ఎవరికి అప్పగించింది ?

(a) గిరిజన కమిటీలు

(b) గిరిజన కమ్యూనిటీలు

(c) గిరిజన పంచాయితీలు

(d) గిరిజన కమిషన్

Correct Choice: (**c**)

48. కౌలుదారీ చట్టం ప్రకారం తెలంగాణ ప్రాంతంలో 1948 కంటే ముందు వరుసగా ఆరు సంవత్సరాలు భూమిని సాగుచేసే వ్యక్తిని ఏమంటారు ?

(a) భూమిశిస్తును చెల్లించువాడు

(b) మౌఖిక కౌలుదారు

(c) రక్షణ పొందిన కౌలుదారు

(d) సాధారణ కౌలుదారు

Correct Choice: (**c**)

49. పట్టికలో ఇచ్చిన దత్తాంశం ఆధారంగా 49 నుంచి 51 వరకు గల 3 ప్రశ్నలకు జవాబులీమ్ము.

పట్టిక : కొన్ని తెలంగాణ జిల్లాల్లోని భూకమతాల వివరాలు (శాతాలలో)

| జిల్లా | నామ-మాత్రపు | చిన్న స్థాయి | ఒక మోస్తరు | మధ్య స్థాయి | పెద్ద స్థాయి |
|---|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | 49.8 | 27.7 | 17.5 | 4.6 | 0.4 |
| నిజామాబాద్ | 67.5 | 23.8 | 7.3 | 1.3 | 0.1 |
| మెదక్ | 67.9 | 21.7 | 7.8 | 2.3 | 0.3 |
| వరంగల్ | 67.1 | 21.4 | 8.7 | 2.5 | 0.3 |

కొన్ని తెలంగాణ జిల్లాలలో భూకమతాల వివరాలు (శాతాలలో) పై పట్టికలో ఇవ్వడం జరిగింది. ఈ దత్తాంశం ప్రకారం కింది వివరణలలో ఏది సరైనదో తెలపండి

(a) భూకమతాల విస్తీర్ణంలో మధ్య స్థాయి కమతాల వాటా అత్యల్పంగా ఉంది..

(b) పెద్ద స్థాయి కమతాల వాటా అత్యల్పంగా ఉంది.

(c) నామమాత్రపు (marginal) కమతాల వాటా అత్యల్పంగా ఉంది,

(d) ఒక మోస్తరు (semi-medium) కమతాల వాటా అత్యల్పంగా ఉంది

Correct Choice: (**b**)

50. పట్టికలో ఇచ్చిన దత్తాంశం ఆధారంగా 49 నుంచి 51 వరకు గల 3 ప్రశ్నలకు జవాబులీమ్ము.

పట్టిక : కొన్ని తెలంగాణ జిల్లాల్లోని భూకమతాల వివరాలు (శాతాలలో)

| జిల్లా | నామ-మాత్రపు | చిన్న స్థాయి | ఒక మోస్తరు | మధ్య స్థాయి | పెద్ద స్థాయి |
|---|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | 49.8 | 27.7 | 17.5 | 4.6 | 0.4 |
| నిజామాబాద్ | 67.5 | 23.8 | 7.3 | 1.3 | 0.1 |
| మెదక్ | 67.9 | 21.7 | 7.8 | 2.3 | 0.3 |
| వరంగల్ | 67.1 | 21.4 | 8.7 | 2.5 | 0.3 |

పట్టికలో ఇచ్చిన దత్తాంశం ప్రకారం ఏ జిల్లాలో మధ్య స్థాయి భూకమతాలు అత్యధిక వాటాలను కలిగి ఉన్నాయి ? అలాగే నామమాత్రపు కమతాలు అత్యల్ప వాటాను కలిగి వున్నాయి?

(a) వరంగల్

(b) మెదక్

(c) నిజామాబాద్

(d) ఆదిలాబాద్

Correct Choice: (**d**)

51. పట్టికలో ఇచ్చిన దత్తాంశం ఆధారంగా 49 నుంచి 51 వరకు గల 3 ప్రశ్నలకు జవాబులీమ్ము.

పట్టిక : కొన్ని తెలంగాణ జిల్లాల్లోని భూకమతాల వివరాలు (శాతాలలో)

| జిల్లా | నామ-మాత్రపు | చిన్న స్థాయి | ఒక మోస్తరు | మధ్య స్థాయి | పెద్ద స్థాయి |
|---|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | 49.8 | 27.7 | 17.5 | 4.6 | 0.4 |
| నిజామాబాద్ | 67.5 | 23.8 | 7.3 | 1.3 | 0.1 |
| మెదక్ | 67.9 | 21.7 | 7.8 | 2.3 | 0.3 |
| వరంగల్ | 67.1 | 21.4 | 8.7 | 2.5 | 0.3 |

పట్టికలో ఇచ్చిన దత్తాంశం ప్రకారం ఏ జిల్లాలో ఒక మోస్తరు, మధ్య స్థాయి, పెద్దస్థాయి భూకమతాలు అత్యల్ప వాటాను కలిగి ఉన్నాయి ?

(a) ఆదిలాబాద్

(b) మెదక్

(c) నిజామాబాద్

(d) వరంగల్

Correct Choice: (**c**)

52. తెలంగాణలో వ్యవసాయదారుల ఆత్మహత్యలకు కింది. వాటిలో ఏవి సరైన కారణాలు?

a. గొట్టపు బావులు విఫలం అవడం

b. పత్తి పంట ఉత్పత్తిలో హెచ్చుతగ్గులు ఏర్పడడం

C. ఉత్పత్తి వ్యయం పెరగడం

d. ప్రధాన ఆహార పంటగా వరి పెరగడం

(a) a, b & C

(b) b. c & d

(c) c,d &a

(d) d a & b

Correct Choice: (**a**)

53. గత రెండు దశాబ్దాల కాలంలో తెలంగాణలో కింది వాటిలో ఏ ఆహారేతర పంటలు అధికంగా వేగవంతంగా పండించబడ్డాయి?

a. పసుపు

b. పత్తి

C. చెరకు

d. మొక్కజొన్న

(a) a&c

(b) b&d

(c) a&b

(d) c&d

Correct Choice: (**c**)

54. జాతీయ నేర నమోదు. బ్యూరో ప్రకారం 2014 లో భారతదేశంలోని రాష్ట్రాలలో వ్యవసాయదార్ల ఆత్మహత్యలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం ఏ స్థానాన్ని సాధించింది ?

(a) మొదటి స్థానం

(b) రెండవ స్థానం

(c) మూడవ స్థానం

(d) నాల్గవ స్థానం

Correct Choice: (**b**)

55. 2003-04 నుంచి 2013-14 వరకు తెలంగాణ ప్రాంతంలోని కింది వాటిలో ఏ జిల్లాలో సూక్ష్మ సేద్యం పద్ధతి ద్వారా అత్యధిక విస్తీర్ణంలో సాగుచేయబడింది ?

(a) నిజామాబాద్

(b) మహబూబ్ నగర్

(c) నల్గొండ

(d) మెదక్

Correct Choice: (**b**)

56. స్థూలంగా సేద్యపు నీరు అందుతున్న విస్తీర్ణానికి, నికరంగా సేద్యపు నీరు అందుతున్న విస్తీర్ణానికి గల నిష్పత్తిని ఏమంటారు ?

(a) సేద్యపు నీటి సామర్థ్యత

(b) సేద్యపు నీటి నిష్పత్తి

(c) సేద్యపు నీటి సాంద్రత

(d) పంటల సాంద్రత

Correct Choice: (**c**)

57. సాగవుతున్న స్థూల విస్తీర్ణానికి, సాగవుతున్న నికర విస్తీర్ణానికి మధ్య గల నిష్పత్తిని ఏమంటారు ? (పంటలు వేసిన స్థూల విస్తీర్ణాన్ని, పంటలు వేసిన నికర విస్తీర్ణంతో భాగిస్తే వచ్చేది, ఏమిటి ?)

(a) వ్యవసాయ సాంద్రత

(b) సాగు వ్యవసాయ నిష్పత్తి

(c) పంటల సాంద్రత

(d) పంటల నిష్పత్తి

Correct Choice: (**c**)

58. తెలంగాణ సామాజిక – ఆర్థిక చిత్రం 2016 (తెలంగాణ ప్రభుత్వం) కారం 2015–16 లో తెలంగాణ రాష్ట్రంలో కింది వాటిలోని ఏ జిల్లాలో అత్యధిక అటవీ ప్రాంత విస్తీర్ణం ఉంది ?

(a) ఆదిలాబాద్

(b) ఖమ్మం

(c) మహబూబ్నగర్

(d) కరీంనగర్

Correct Choice: (**b**)

59. తెలంగాణలోనూ, ఇతర ప్రాంతాలలోనూ వ్యవసాయ దారులు బీటీ పత్తి విత్తనాలను విస్తారంగా వాడారు. ఎందుకంటే వారి దృష్టిలో బీటీ పత్తి విత్తనాలు –

(a) జీవ వైవిధ్యాన్ని పెంచుతాయి

(b) నేలను సారవంతం చేస్తాయి

(c) తక్కువ ధరగలవి

(d) ఉత్పత్తి వ్యయాలను తగ్గిస్తాయి

Correct Choice: (**d**)

60. తెలంగాణ రాష్ట్రంలో కింది వాటిలోని ఏ జిల్లాలో ఒక హెక్టార్ లో వాడవలసిన ఎరువుల వినియోగం అత్యల్పంగా ఉంది ?

(a) కరీంనగర్

(b) మెదక్

(c) వరంగల్

(d) నిజామాబాద్

Correct Choice: (**b**)

61. ప్రస్తుత ధరలలో 2013–14 లో తెలంగాణ ప్రాంతంలో రాష్ట్ర స్థూల ప్రాంతీయోత్పత్తిలో సేవా రంగపు వాటా అత్యల్పంగా కింది వాటిలో ఏ జిల్లాలో ఉంది ?

(a) నల్గొండ

(b) ఖమ్మం

(c) నిజమాబాద్

(d) ఆదిలాబాద్

Correct Choice: (**d**)

62. కింది వాటిలోని ఏ తెలంగాణ జిల్లాలో 'జాతీయ పెట్టుబడి, తయారీ (మాన్యుఫ్యాక్చరింగ్) జోన్' (NIMZ) ను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది ?

(a) మహబూబ్ నగర్

(b) రంగారెడ్డి

(c) నల్గొండ

(d) మెదక్

Correct Choice: (**d**)

63. తెలంగాణ ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో బయోగ్యాస్ కర్మాగారాలను (ప్లాంట్లను) స్థాపించిన జిల్లా (కింది వాటిలో) ఏది ?

(a) కరీంనగర్

(b) ఆదిలాబాద్

(c) ఖమ్మం

(d) నిజామాబాద్

Correct Choice: (**a**)

64. సాగవుతున్న స్థూల విస్తీర్ణానికి, సాగవుతున్న నికర విస్తీర్ణానికి మధ్య గల నిష్పత్తిని ఏమంటారు ? (పంటలు వేసిన స్థూల విస్తీర్ణాన్ని, పంటలు వేసిన నికర విస్తీర్ణంతో భాగిస్తే వచ్చేది) ?

(a) వ్యవసాయ సాంద్రత

(b) సాగు వ్యవసాయ నిష్పత్తి

(c) పంటల సాంద్రత

(d) పంటల నిష్పత్తి

Correct Choice: (**c**)

65. తెలంగాణ రాష్ట్రంలోని కింది ఏ జిల్లాలో అత్యధిక పరిశ్రమలు గలవు ?

(a) హైదరాబాద్

(b) రంగారెడ్డి

(c) మెదక్

(d) నల్గొండ

Correct Choice: (**b**)

66. 2014 లో సింగరేణి బొగ్గు గనుల్లో మూడింట రెండు వంతుల బొగ్గు గనులు ఎలా నిర్వహింపబడ్డాయి ?

(a) బహిరంగ (open cast) గనుల త్రవ్వకం

(b) అంతర్భాగ (underground) గనుల త్రవ్వకం

(c) లోతైన సారంగపు గనుల త్రవ్వకం

(d) ట్రాకింగ్ ప్రక్రియ

Correct Choice: (**b**)

67. భారతదేశానికి, రాష్ట్రాలకు సంబంధించి ప్రధానమైన గణాంకాలకు ఆధారమైన 'వార్షిక పారిశ్రామిక సర్వే' కింది వాటిలో దేనికి సంబంధించిన సమాచారాన్ని ఇస్తుంది ?

(a) వ్యవస్థీకృత తయారీ రంగం

(b) అవ్యవస్థీకృత తయారీ రంగం

(c) నిర్దిష్టం కాని తయారీ రంగం

(d) వ్యవస్థీకృత పారిశ్రామిక రంగం

Correct Choice: (**a**)

68. హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో ఏ ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం టి – హబ్ ను ఏర్పాటు చేసింది ?

(a) ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్

(b) మాదాపూర్

(c) హైటెక్స్ సిటీ

(d) ఐ.ఐ.ఐ.టి క్యాంపస్

Correct Choice: (**d**)

69. తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి మొదటి ఫేజ్ లో కింది వాటిలోని ఏ కారిడార్ భాగం కాదు ?

(a) హైదరాబాద్ – నల్గొండ పారిశ్రామిక కారిడార్

(b) హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్

(c) హైదరాబాద్ – నాగ్పూర్ పారిశ్రామిక కారిడార్

(d) హైదరాబాద్ – బెంగళూరు పారిశ్రామిక కారిడార్

Correct Choice: (**a**)

70. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక విద్యుచ్ఛక్తిని వినియోగించే అతి పెద్ద వినియోగ వర్గం ఏది ?

(a) వ్యవసాయం

(b) పరిశ్రమ

(c) వాణిజ్యం (హెచ్.టి & ఎల్.టి.)

(d) గృహ రంగం

Correct Choice: (**d**)

71. 2013–14 లో రోడ్ల పొడవు (కి.మీ.) దృష్ట్యా తెలంగాణ ప్రాంతంలోని ఏ జిల్లాలో జాతీయ రహదారులు అత్యధికంగా ఉన్నాయి ?

(a) మహబూబ్ నగర్

(b) నల్గొండ

(c) వరంగల్

(d) ఆదిలాబాద్

Correct Choice: (**a**)

72. 2011–12 ఎ.ఎస్.ఐ. ఫలితాల ప్రకారం పారిశ్రామిక (Gross value Added) దృష్ట్యా భారతదేశంలో తెలంగాణ ప్రాంతం పొందిన సానం ఎంత?

(a) 6th

(b) 7th

(c) 8th

(d) 9th

Correct Choice: (**c**)

73. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు అనుమతి, సొంత ధృవీకరణ విధానం (TS–iPASS), బిల్లు 2015 రాష్ట్రంలో ఎన్ని పని దినాలలో శీఘ్రంగా పారిశ్రామిక అనుమతులు ఇచ్చే పద్ధతిని ప్రవేశ పెట్టింది ?

(a) 12 రోజులు

(b) 7 రోజులు

(c) 10 రోజులు

(d) 15 రోజులు

Correct Choice: (**d**)

74. 2014–15 (AE – ముందస్తు అంచనాలు) లో తెలంగాణలో ప్రస్తుత ధరలలో రాష్ట్ర స్థూల ప్రాంతీయోత్పత్తి (GSDP) లో పారిశ్రామిక రంగ వాటా ఎంత?

(a) 25%

(b) 28%

(c) 35%

(d) 37%

Correct Choice: (**a**)

75. కింది వ్యాఖ్యలను గమనించండి:

a. భారతదేశంలో ఎన్నో ఫెర్రో- ఆలాయ్ లోహాలు విరివిగా లభిస్తాయి.

b. మాంగనీస్, క్రోమైట్ తప్ప ఇతర ఫెర్రో – అలాయ్ లోహాలు భారతదేశంలో విరివిగా లభించవు.

c. రాగి అనేది హరింపచేయని లోహం.

d. భారతదేశంలో ఫెర్రో – అలాయ్ లోహాలు లభించవు.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి?

(a) a&b మాత్రమే

(b) c&d మాత్రమే

(c) b& c మాత్రమే

(d) a&d మాత్రమే

Correct Choice: (**c**)

76. ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి కింది వాటిలో ఎటువంటి చర్యలను చేపట్టాలి?

a. ముకబడిన ప్రాంతాలలో అందరికీ సబ్సిడీలను కల్పించాలి.

b. వెనుకబడిన ప్రాంతాలలో అవస్థాపనా సౌకర్యాలను అభివృద్ధి చేయాలి.

C. పెద్ద పారిశ్రామిక సంస్థలకు సబ్సిడీలను కల్పించాలి.

d. వెనుకబడిన ప్రాంతాల పేద ప్రజలకు కనీస జీవనాధార స్థాయికి చేరుకోవడానికి ఆసరా కల్పించాలి

(a) a&b మాత్రమే

(b) a&d మాత్రమే

(c) b&d మాత్రమే

(d) a&c మాత్రమే

Correct Choice: (**c**)

77. మానవ అభివృద్ధికి సంబంధించి కింది వాటిలో ప్రధానమైన అంశాలు ఏవి?

a. పెద్ద కుటుంబాలు, సామాజిక స్థితి

b. సమత్వం , సాధికారత .

c. వలస, వినోదం

d. ఉత్పాదకత, సుస్థిరత

(a) b& c only/మాత్రమే

(b) a&d మాత్రమే

(c) b& d మాత్రమే

(d) a&c మాత్రమే

Correct Choice: (**c**)

78. సమ్మిళిత వృద్ధిని సాధించడానికి కింది వాటిలో ఏ అంశాలను చేర్చుకోవాలి ?

a. అవసరమైనప్పుడు మాత్రమే స్వల్పకాలిక చర్యలను చేపట్టాలి.

b. లింగ సమానత్వం

c. ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర వెనుకబడిన తరగతుల సర్వతోముఖాభివృద్ధి

d. సామాజిక అవస్థాపనాభివృద్ధి

(a) b& c మాత్రమే

(b) c &d మాత్రమే

(c) a, b & c మాత్రమే

(d) b, c & d మాత్రమే

Correct Choice: (**d**)

79. పట్టణపు జనాభాకు సంబంధించి కింది రాష్ట్రాలలో మొదటి మూడు స్థానాలను పొందినవి ఏవి?

a. మహారాష్ట్ర

b. ఉత్తరప్రదేశ్

c. ఆంధ్రప్రదేశ్ .

d. తమిళనాడు

(a) a, b&d

(b) a, c&d

(c) b, c&d

(d) a, b&c

Correct Choice: (**a**)

80. ప్రణాళికా సంఘం ప్రకారం కింది రాష్ట్రాలలో మహిళా అక్షరాస్యతా రేటు విషయంలో 2011 లో తక్కువ ఫలితాలను పొందిన రాష్ట్రాలు ఏవి?

a. బీహార్

b. మహారాష్ట్ర

c. రాజస్థాన్

d. ఉత్తరాఖండ్

(a) b&d మాత్రమే

(b) a&c మాత్రమే

(c) C&d మాత్రమే

(d) a&b మాత్రమే

Correct Choice: (**b**)

81. 2011 సెన్సెస్ ప్రకారం మెగా సిటీలలో జనాభా వృద్ధి ఏ విధంగా మార్పు చెందింది ?

(a) తగ్గింది

(b) పెరిగింది

(c) నిలకడగా ఉంది

(d) సంచలన అభివృద్ధి జరిగింది

Correct Choice: (**a**)

82. భారతదేశాన్ని 'జనాభా సంబంధిత డివిడెండ్' దేశంగా గుర్తిస్తారు. ఎందుకు ?

(a) 15 ఏళ్లలోపు వయస్సు గల జనాభా అధిక శాతంలో ఉండడం.

(b) 15-64 ఏళ్ల మధ్య వయస్సు గల జనాభా అధిక శాతంలో ఉండడం. .

(c) 65 ఏళ్ల పైబడిన వయస్సు గల జనాభా అధిక శాతంలో ఉండడం,

(d) మొత్తం జనాభాలో స్త్రీ జనాభా అధిక శాతంలో ఉండడం

Correct Choice: (**b**)

83. భారతదేశంలో 60 శాతం వలసలు ఏ స్థాయిలో జరిగాయి ?

(a) అంతర్ రాష్ట్ర వలసలు

(b) అంతర్ జిల్లా వలసలు

(c) అంతర్ నగర వలసలు

(d) అంతర్ ప్రాంతీయ వలసలు

Correct Choice: (**c**)

84. 1901 నుంచి 1991 వరకు సెన్సెస్ దత్తాంశం కింది వాటిలో ఏమి సూచిస్తుంది ?

(a) స్త్రీ - పురుష నిష్పత్తి క్రమంగా పెరిగింది.

(b) స్త్రీ - పురుష నిష్పత్తిలో ఎగుడు దిగుడులు,

(c) స్త్రీ - పురుష నిష్పత్తి క్రమంగా తగ్గింది.

(d) ఒక నిర్దిష్ట ధోరణి అంటూ లేదు.

Correct Choice: (**c**)

85. కాలం గడిచిన కొద్దీ గృహ రంగం, ఎనర్జీ రంగం, పారిశ్రామిక రంగం వంటి సేద్యేతర రంగాల నుంచి నీటి డిమాండ్ ఏ విధంగా ఉంది ?

(a) చాలా తగ్గే అవకాశం ఉంది

(b) చాలా పెరిగే అవకాశం ఉంది.

(c) ఒక మోస్తరుగా పెరిగే అవకాశం ఉంది

(d) ఒక మోస్తరుగా తగ్గే అవకాశం ఉంది.

Correct Choice: (**b**)

86. 1951 లో భారతదేశంలో పట్టణ ప్రాంతాలలో నివసించే ప్రజలు ఏ అనుపాతంలో ఉన్నారు ?

(a) ప్రతి ముగ్గురు వ్యక్తులలో ఒకరు.

(b) ప్రతి నలుగురు వ్యక్తులలో ఒకరు

(c) ప్రతి ఐదుగురు వ్యక్తులలో ఒకరు

(d) ప్రతి ఆరుగురు వ్యక్తులలో ఒకరు

Correct Choice: (**d**)

87. పన్నెండవ ప్రణాళికా దృక్పథ పత్రం ప్రకారం వెనుకబడిన పట్టణాలు, సమ్మిళిత వృద్ధిలో భాగం కాలేదు. ఎందుకు ?

(a) జనాభా లేకపోవడం

(b) అవస్థాపనా సౌకర్యాలు లేకపోవడం

(c) ప్రోత్సాహం లేకపోవడం

(d) పనిచేసేవయస్సు గల ప్రజలు ఎక్కువగా లేకపోవడం

Correct Choice: (**b**)

88. భూసేకరణ చట్టానికి సంబంధించి భారత కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్ (CAG) ఇటీవల ఆడిట్ నివేదికలో కింది వాటిలో వేటికి సంబంధించి అనేక అక్రమాలను బయటపెట్టారు ?

a. భూకేటాయింపులు

b. భూవినియోగం

c. భూసేకరణ వల్ల ప్రభావితమైన ప్రజల సెటిల్మెంట్

d. ప్రభావిత ప్రజల నష్టపరిహారం, పునరావాసం

(a) a&b మాత్రమే

(b) a, b&c మాత్రమే

(c) a, c& d మాత్రమే

(d) a, b, c &d

Correct Choice: (**d**)

89. కింది జతలను గమనించండి :

| పంచవర ప్రణాళిక | ప్రధాన లక్ష్యం |
|---|---|
| a. xi | i. భారీ పరిశ్రమల అభివృద్ధి |
| b. viii | ii.పేదరిక నిర్మూలన |
| c. v | iii.సమ్మిళిత వృద్ధి |
| d. ii | iv. మానవ వనరుల అభివృద్ధి |

పైన తెలిపిన వాటిని సరిగా జతచేయండి,

(a) a–ii, b–iii, c–i, d–iv

(b) a–iii, b–iv, c–ii, d–i

(c) a–iv, b–ii, c–iii, d–i

(d) a–i, b–ii, c–iv, d–iii

Correct Choice: (**b**)

90. వ్యవసాయ వస్తువులను ఉత్పత్తి చేసి, మార్కెట్లో అమ్మడానికి వ్యవసాయదారునికి, ఒక సంస్థకు మధ్య జరిగే వ్యవస్థీకృత ఏర్పాటును ఏమంటారు?

(a) వాణిజ్య వ్యవసాయం

(b) ఒప్పందం వ్యవసాయం

(c) సన్నకారు వ్యవసాయం

(d) సహకార వ్యవసాయం

Correct Choice: (**b**)

91. ఏ భూసేకరణ చట్టమైనా కింది వాటిలో దేనిని తప్పనిసరిగా కాపాడాలి ?

(a) ప్రభుత్వ ప్రయోజనాలను, పెట్టుబడి చేసేవారి వాణిజ్య ప్రయోజనాలను కాపాడాలి.

(b) పరిణామాలను పట్టించుకోకుండా పరిశ్రమల అభివృద్ధిని కాపాడాలి.

(c) ఈ చట్టాల తయారీలో గాని, అమలులో గాని స్థానిక సంస్థల పాత్ర ఏమీ ఉండదు.

(d) వ్యవసాయదారుల, ఇతర యజమానుల సంక్షేమాన్ని ఒకవైపు, దేశాభివృద్ధి అవసరాలను మరోవైపు కాపాడుకోవాలి.

Correct Choice: (**d**)

92. 2002 ఏప్రిల్ లో ఆమోదించి అమలుపరిచిన 'జాతీయ నీటి విధానం' కింది వాటిలో వేటిపై దృష్టి సాధించింది ?

a. . నీటికి సంబంధించిన పరిమాణం, నాణ్యత అంశాలు.

b. నీటి అవుట్ సోర్స్, గొట్టపు బావుల అభివృద్ధి.

c. నీటి అభివృద్ధి, నిర్వహణ.

d. నీటికి సంబంధించిన పర్యావరణ అంశాలు.

(a) a, b & c

(b) b, c & d

(c) c, d & a

(d) d, a & b

Correct Choice: (**c**)

93. 1991 లో అమలుపరిచిన నూతన పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం చేసిన సిఫారసు ఏమిటి?

(a) పారిశ్రామిక లైసెన్సింగ ను రద్దు పరచాలి.

(b) ప్రభుత్వ రంగ పాత్రను పెంచాలి.

(c) సాంకేతిక పరిజ్ఞానాన్ని తప్పకుండా బదిలీ చేయాలి.

(d) చిన్న తరహా పరిశ్రమలను బలపరచాలి, ప్రోత్సహించాలి.

Correct Choice: (**a**)

94. బీదవారికి, అవసరమున్న వారికి సామాజిక సహాయక పథకాలు తోడ్పడతాయి. అవి:

(a) వ్యక్తులు ఇచ్చిన విరాళాలకు సంబంధించినవి.

(b) ప్రభుత్వ సాధారణ రెవెన్యూ నుంచి ఇచ్చినవి.

(c) ఉద్యోగులు, ఉద్యోగాధిపతులు, రాష్ట్రం ఇచ్చే విరాళాలకు సంబంధించినవి.

(d) ఉద్యోగులు, ఉద్యోగాధిపతులు ఇచ్చే విరాళాలకు సంబంధించినవి

Correct Choice: (**b**)

95. భూమి విస్తీర్ణం దృష్ట్యా ప్రపంచంలో భారతదేశ స్థానం ఎంత?

(a) 4వ

(b) 5వ

(c) 6వ

(d) 7వ

Correct Choice: (**d**)

96. మన దేశంలో సరళీకరణ దశ సూచించిందేమిటి?

(a) జనాభాలో గల అధిక యువశక్తిని మనం సరిగా వాడుకోలేదు.

(b) జనాభాలో గల అధిక యువశక్తిని మనం సరిగా వాడుకొన్నాం.

(c) యువతను వాడుకుని లబ్ధి పొందడానికి అనుకూలమైన వ్యూహాలు ఉన్నాయి

(d) దేశంలో యువశక్తి అధికంగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించలేదు.

Correct Choice: (**a**)

97. ఒక దేశ జనాభాలో శ్రామికేతరులతో పోలిస్తే శ్రామికుల వాటా అధికంగా ఉంది అంటే ఏమని అర్థం?

(a) పెట్టుబడి చేయడానికి అవసరమైన మిగులు అల్పంగా ఉంది అని అర్థం.

(b) పెట్టుబడి చేయడానికి ఎగులు అధికంగా ఉంది అని అర్థం

(c) పెట్టుబడికి అవసరమైన మిగులు తీవ్రంగా తగ్గవచ్చు.

(d) పెట్టుబడికి అఘరమైన మిగులు నిలకడగా ఉందని అర్థం

Correct Choice: (**b**)

98. ఒక దేశంలో శిశు జనాభా వృద్ధి రేటు కంటే పనిచేసే వయస్సు గల జనాభా వృద్ధి రేటు అధికంగా ఉంటే అది దేనికి దారి తీస్తుంది ?

(a) అధిక ఆధారిత నిష్పత్తి

(b) మధ్యస్థ ఆధారిత నిష్పత్తి

(c) అల్ప ఆధారిత నిష్పత్తి

(d) అనాధారిత నిష్పత్తి

Correct Choice: (**c**)

99. కింది వాటిలో ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న అత్యంత ప్రధానమైన సవాళు ఏమిటి ?

(a) ప్రపంచంలోని అతి సమర్థవంతమైన దేశాలతో ఎలా పోటీ పడాలి?

(b) సమాజంలోని అధిక వర్గాలకు ఆహార భద్రతలను, ఇతర మౌలిక సౌకర్యాలను ఎలా కలిగించాలి ?

(c) వ్యవసాయ రంగంలో ఉపాధిని ఏ విధంగా పెంచాలి ?

(d) ప్రభుత్వ రంగాన్ని ఎలా బలోపేతం చేయాలి ?

Correct Choice: (**b**)

100. అంతర్జాతీయ వర్తకంతో సంబంధం కలిగిన ఆర్థిక వ్యవస్థలో స్థూల దేశీయోత్పత్తితో పోలిస్తే స్థూల జాతీయోత్పత్తి హెచ్చుగా లేదా తక్కువగా ఉండవచ్చు. అందుకు గల కారణం ఏమిటి ?

(a) పారిశ్రామిక రంగ వృద్ధి

(b) వ్యవసాయ రంగ వృద్ధి

(c) నికర విదేశీ మిగులు

(d) తరుగుదల రేటు

Correct Choice: (**c**)

101. ఆర్థిక అభివృద్ధిని సూచించేది ఏమిటి?

(a) పరిమాణాత్మక మార్పులు మాత్రమే

(b) గుణాత్మక మార్పులు మాత్రమే

(c) సాంకేతిక మార్పులు మాత్రమే

(d) పరిమాణాత్మక, గుణాత్మక మార్పులు

Correct Choice: (**d**)

102. వెనుకబడిన దేశాల దృష్ట్యా ఆర్థిక వృద్ధి అంటే విస్తరణ పెరుగుదల రేటు ఒక వెనుకబడిన దేశాన్ని కనీస ఆధారస్థాయి నుంచి ఏ స్థాయికి తీసుకెళ్తుందో తెలుపుతుంది. ఆ స్థాయి ఏది?

(a) దీర్ఘకాలంలో చెప్పుకోదగ్గ అధిక జీవన ప్రమాణ స్థాయికి తీసుకెళ్లడం

(b) స్వల్ప కాలంలో చెప్పుకోదగ్గ ఆధిక జీవన ప్రమాణ స్థాయికి తీసుకెళ్లడం.

(c) కాలంతో పోల్చకుండా చెప్పుకోదగ్గ అధిక జీవన ప్రమాణ స్థాయికి తీసుకెళ్లడం.

(d) మన పొరుగు దేశాలతో పోలిస్తే చెప్పుకోదగ్గ అధిక జీవన ప్రమాణ స్థాయికి తీసుకెళ్లడం

Correct Choice: (**b**)

103. జాతీయ అటవీ విధానం, 1988 లోని ప్రధాన అంశాలు (కింది వాటిలో) ఏవి?

a. అడవుల సంరక్షణ మాత్రమే

b. అడవులను ఉపయోగించుకోవడం మాత్రమే

c. అడవుల అభివృద్ధి మాత్రమే

d. అడవుల పునరుద్ధరణ మాత్రమే

(a) a, b&c only

(b) b, c&d only

(c) c, d & a only

(d) d, a&b only

Correct Choice: (**c**)

104. 'బహుకోణ పేదరిక సూచిక' ను పేదరికాన్ని కొలిచే ఒక కొత్త సాధనంగా ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు ?

(a) 2008

(b) 2009

(c) 2010

(d) 2014

Correct Choice: (**c**)

105. ఒక దేశ ప్రజలు ఇంకొక దేశంలో అధికంగా పెట్టుబడి పెట్టి విపరీత లాభాలు సాధిస్తే

(a) దీనిని స్వదేశంలో ఆర్థికాభివృద్ధిగా పరిగణించవచ్చు. '

(b) దీనికి స్వదేశీ ఆర్థికాభివృద్ధితో ఎటువంటి సంబంధం ఉండదు.

(c) దీనిని స్వదేశంలో ఆర్థికాభివృద్ధిగా పరిగణించరాదు.

(d) వీటిని అంచనా వేయలేం.

Correct Choice: (**c**)

106. సరళీకరణ, ప్రపంచీకరణ శక్తులు భారతదేశంలో పెట్టుబడులను ఏ రాష్ట్రాలలో ఎక్కువగా బలోపేతం చేశాయి?

(a) వెనుకబడిన రాష్ట్రాల కంటే అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో పెట్టుబడులు పెరిగాయి.

(b) అభివృద్ధి చెందిన రాష్ట్రాల కంటే వెనుకబడిన రాష్ట్రాలలో పెట్టుబడులు పెరిగాయి.

(c) పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాలలో పెట్టుబడులు పెరిగాయి.

(d) దేశంలోని అన్ని ప్రాంతాలలో ఒకే మాదిరిగా పెట్టుబడులు పెరిగాయి. .

Correct Choice: (**a**)

107. ఆస్తుల సేకరణ, ఉద్దేశ పూర్వక తాత్కాలిక సేకరణ కింది వాటిలో ఏ జాబితా కిందికి వస్తాయి ?

(a) కేంద్ర జాబితా

(b) రాష్ట్ర జాబితా

(c) ఉమ్మడి జాబితా

(d) ప్రైవేట్ జాబితా

Correct Choice: (**c**)

108. భూసేకరణ వంటి చట్టాల ప్రధాన సహేతుక వాదం ఏమిటి ?

(a) ప్రభుత్వం పూర్తి ఆధిపత్యం కలది కాబట్టి అవసరాన్ని బట్టి ఏ ముఖ్యమైన నిర్ణయాన్నైనా తీసుకోవచ్చు.

(b) వ్యక్తి కంటే కమ్యూనిటీ ప్రయోజనాలు ప్రధానమైనవి.

(c) వ్యక్తులకు ఆస్తి హక్కు ఉండదు.

(d) వ్యక్తులకు ఆస్తి హక్కు ఉన్నప్పటికీ ప్రభుత్వానికి భూసేకరణపై సర్వాధికారాలు ఉన్నాయి,

Correct Choice: (**b**)

109. జలాశయాలు, చెరువులు పూడిక మట్టితో నిండిపోతున్నాయి. దీనివల్ల ప్రభావితం అయ్యేవి ఏమిటి ?

(a) కొండ ప్రాంతాలు/గుట్టల భూమి

(b) సాగువంతం/సేద్యంకాని, పనికిరాని భూమి

(c) వర్షజలంకూడే నదీ ప్రాంతాలలో అడవుల విస్తరణ

(d) సముద్రాలు

Correct Choice: (**b**)

110. అటవీ ప్రాంత విస్తరణ ఆవశ్యకత ఏంటి ?

(a) వరదల చెడు ప్రభావాలను తగ్గించడం, భూసార వినాశనాన్ని ఆపడం

(b) పారిశ్రామిక ప్రగతి

(c) సాగుచేయని భూమిని మెరుగుపరచడం

(d) బంజరు భూముల అభివృద్ధి

Correct Choice: (**a**)

111. పునరావాసానికి సంబంధించిన జాతీయ విధానంలో ప్రధానమైన లోపం ఏమిటి ? కింది వాటిలో అది దేనిని మాత్రమే పట్టించుకుంటుంది ?

(a) భూమిలేని శ్రామికుల స్థాన చలనం

(b) పరోక్ష స్థాన చలనం

(c) ప్రత్యక్ష స్థాన చలనం

(d) గిరిజన ప్రాంతాల ప్రజల స్థాన చలనం

Correct Choice: (**c**)

112. 2011 సెన్సెస్ దత్తాంశం ప్రకారం, ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం లేని భారత కుటుంబాలు ఎంత శాతం ఉన్నాయి?

(a) 46%

(b) 54%

(c) 35%

(d) 60%

Correct Choice: (**b**)

113. భారతదేశంలో భూసారం వినాశనం జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన ప్రధాన చర్య ఏమిటి ?

(a) నీటిని ఉచితంగా, నిరంతరంగా వినియోగించడానికి అనుమతినివ్వడం.

(b) కొండ ప్రాంతాల్లో అటవీ విస్తరణ, పచ్చిక మైదానాల అభివృద్ధి పథకాల అమలు

(c) వ్యవసాయంలో అధిక ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం

(d) భూమిలోని నీటి వాడకాన్ని నిరుత్సాహపరచడం.

Correct Choice: (**b**)

114. కింది వాటిలో ప్రధానంగా ఏ రెండు ప్రభావాలు ఆడవుల వినాశనం వల్ల ఏర్పడతాయి ? ,

a. వరద ప్రభావ సాంద్రత పెరుగుతుంది.

b. గాలిలో తేమ పెరుగుతుంది.

c. ఉష్ణోగ్రత పెరుగుతుంది,

d. భూసార క్షీణత తగ్గుతుంది.

(a) a&b మాత్రమే

(b) C&d మాత్రమే

(c) a&c మాత్రమే

(d) b&d మాత్రమే

Correct Choice: (**c**)

115. కింది వాటిలో సుస్థిర అభివృద్ధి ప్రధాన లక్ష్యాలు ఏవి ?

a. అధిక యాంత్రీకరణ పద్ధతుల ద్వారా ఉత్పత్తిని చేపట్టడం.

b. దీర్ఘకాల అభివృద్ధి కోసం జీవ వైవిధ్యాన్ని రక్షించడం, ఆవరణ సంతులతను సాధించడం.

c. పారిశ్రామిక అభివృద్ధి కోసం అధిక మొత్తాలలో సబ్సిడీలను ఇవ్వడం.

d. దారిద్ర్య రేఖకు కింద ఉన్న కుటుంబాల జీవన ప్రమాణ స్థాయిని పెంచడం, సమ్మిళిత వృద్ధిని సాధించడం

(a) a & b మాత్రమే

(b) C&d మాత్రమే

(c) a&c మాత్రమే

(d) b&d మాత్రమే

Correct Choice: (**d**)

116. UNDP నివేదిక 2015 ప్రకారం భారతదేశంలో అత్యధిక మానవాభివృద్ధి ర్యాంకు ఉన్న రాష్ట్రం ఏది ?

(a) మహారాష్ట్ర

(b) పంజాబ్

(c) కేరళ

(d) కర్ణాటక

Correct Choice: (**c**)

117. కింది వాటిలో సుస్థిరమైన అభివృద్ధిని తెలిపేది ఏమిటి ?

(a) పర్యావరణాన్ని దెబ్బతీయని విధంగా దీర్ఘకాలిక అభివృద్ధి జరగడం

(b) వృద్ధి దృష్ట్యా ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం.

(c) డిమాండ్, సప్లయ్ శక్తుల ఆధారంగా ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం.

(d) సాధారణ ధరల స్థాయిలో పెరుగుదల వల్ల స్థూల దేశీయోత్పత్తి పెరగడం.

Correct Choice: (**a**)

118. అటవీ ప్రాంత విస్తరణ పథకాలు అంతగా సత్ఫలితాలు ఇవ్వకపోవడానికి కింది వాటిలో ఏది ప్రధానమైన కారణం?

(a) సారవంతమైన నేల కాకపోవడం

(b) గాలిలో నాణ్యత లోపించడం

(c) నీటిలో నాణ్యత లోపించడం

(d) విత్తనాలలో నాణ్యత లోపించడం

Correct Choice: (**d**)

119. ఆవరణ సంతులనాన్ని పూర్వ స్థితికి తేవడానికి అత్యంత ప్రధానమైన పరిష్కార మార్గం (కింది వాటిలో) ఏది ?

(a) అడవులను పునఃస్థాపించడం, అటవీ ప్రాంతాన్ని విస్తరించడం.

(b) అందుబాటులో ఉన్న నీటిని విస్తృతంగా వినియోగించడం.

(c) బంజరు భూములను వ్యవసాయ సేద్యానికి అనుకూలంగా మార్చడం

(d) బంజరు భూములను పారిశ్రామిక ఉపయోగానికి వాడడం.

Correct Choice: (**a**)

120. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికకు సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏది సరైనది?

(a) అటవీ ప్రాంత విస్తరణ పథకాల అమలును 8వ ప్రణాళిక ప్రశంసించింది.

(b) అటవీ ప్రాంత విస్తరణ పథకాలలోని కొన్ని లోపాలను 8వ ప్రణాళిక ఎత్తి చూపింది.

(c) అటవీ ప్రాంత విస్తరణ అంశాలను 8వ ప్రణాళిక ఉపేక్షించింది.

(d) భారతదేశంలో అటవీ ప్రాంత విస్తరణ అనేది అంత ప్రధానమైన అంశం కాదని 8వ ప్రణాళిక తెలిపింది.

Correct Choice: (**b**)

121. భారతదేశంలో భూమి వినాశన సాంద్రత:

(a) తగ్గింది

(b) పెరిగింది

(c) అల్పస్థాయిలో ఉంది

(d) నిలకడగా ఉంది

Correct Choice: (**b**)

122. ఖనిజాలు, కలప, చేపలు, నీరు వంటి ముడి/భౌతిక వనరులు కింది వాటిలో ఏ తరగతికి చెందినవి ?

(a) నిబంధనల వర్గం

(b) నియంత్రణ వర్గం

(c) సాంస్కృతిక వర్గం

(d) ఆహ్లాదక వర్గం

Correct Choice: (**a**)

123. భారతదేశ ఆహార ధాన్యాల ఉత్పాదకత విషయంలో ప్రస్తుత పరిస్థితి ఏమి తెలుపుతుంది ?

(a) భవిష్యత్ ఆహార డిమాండకు సరిపోయేంతగా ఉత్పత్తి ఉంటుంది.

(b) భవిష్యత్ అవసరాలకు మించి ఉత్పత్తి జరుగుతుంది.

(c) భవిష్యత్ అవసరాలకు సరిపోయేంత ఉత్పత్తి జరగదు.

(d) అంచనా వేయలేం.

Correct Choice: (**c**)

124. నీటి వినాశనం వల్ల జరిగే నష్టాన్ని తక్కువ అంచనా వేయలేం. బహుళార్థ సాధక ప్రాజెక్టుల సేద్యపు సంభావ్యత తగ్గుతూ ఉంది. అందుకు గల ప్రధాన కారణం (కింది వాటిలో) ఏది ?

(a) కొట్టుకొనిపోయి అడుగున పేరుకుపోయే బురద, ఒండ్రుమట్టి

(b) వరదలు

(c) భూసార వినాశనం

(d) భూసార పునరుద్ధరణ

Correct Choice: (**a**)

125. కింది వాటిలో వేటిని క్రమంగా తగ్గిస్తూ, అంతిమంగా నిర్మూలించాలనే ఆధారంగా ఆర్థికాభివృద్ధి ఆశయాలను సాధించవచ్చు ?

a. పేదరికం, నిరుద్యోగిత, అసమానతలు

b. జనాభా, మానవ అభివృద్ధి, సామాజిక అవస్థాపన

c. మాలన్యూట్రీషన్, రోగాలు, నిరక్షరాస్యత

d. వ్యవసాయం, ఉద్యోగిత, అక్షరాస్యత

(a) d&C

(b) a&b

(c) c&a

(d) b&d

Correct Choice: (**c**)

126. కింది వ్యాఖ్యలను గమనించండి.

a. ఒక యూనిట్ ఉత్పాదితాన్ని ఉత్పత్తి చేయడానికి అవసరమయ్యే మూలధన యూనిట్ల సంఖ్యను మూలధన ఉత్పత్తి నిష్పత్తి తెలియజేస్తుంది.

b. ఒక సమయంలో వివిధ రంగాల మూలధన ఉత్పాదకతను మూలధన – ఉత్పత్తి నిష్పత్తి తెలుపుతుంది.

c. జాతీయ పొదుపు నిష్పత్తితో పాటు మూలధన – ఉత్పత్తి నిష్పత్తి జాతీయాదాయ వృద్ధి రేటును నిర్ణయిస్తుంది.

d. మూలధన – ఉత్పత్తి నిష్పత్తితో స్థూల జాతీయ ఉత్పత్తి వృద్ధి రేటు అనుపాత సంబంధాన్ని కలిగి ఉంటుంది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(a) a, b&C

(b) b, c &d

(c) cd&a

(d) d ,a&b

Correct Choice: (**a**)

127. కింది వ్యాఖ్యలను గమనించండి :

a. జనాభాలో ఆర్థిక వృద్ధి కొద్ది భాగానికి మాత్రమే పరిమితం.

b. మూలధనం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందని దేశాల మధ్య అసమానతలు నామమాత్రంగా ఉండవచ్చు.

c. అభివృద్ధి చెందిన, చెందని దేశాల మధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. d. అభివృద్ధి చెందని దేశాలలో పేదరికం అధికంగా ఉంటుంది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(a) a, b&C

(b) b, c&d

(c) c,d& a

(d) d, a& b

Correct Choice: (**c**)

128. కింది వాటిలో 'హిందూ వృద్ధి రేటు' కు సంబంధించినవి ఏవి?

a. వ్యవసాయ వృద్ధి రేటు

b. స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు

c. సగటున సాలీనా వృద్ధి రేటు సుమారు 3.5 శాతంను సాధించడం

d. స్థూల మూలధన కల్పన వృద్ధి రేటు

(a) a&b మాత్రమే

(b) b& c మాత్రమే

(c) c&d మాత్రమే

(d) d&a మాత్రమే

Correct Choice: (**b**)

129. వెనుకబాటుతనానికి కింది వాటిలో ఏవి ప్రధాన కారణాలు?

i. చాలా తక్కువ తలసరి ఆదాయం

ii. మూలధన కొరత

iii. మానవ వనరుల, సహజ వనరుల అల్ప ఉపయోగిత

iv. సనాతన సంప్రదాయ ఉత్పత్తి పద్ధతులు

(a) iii మరియు i మాత్రమే

(b) i, ii మరియు iv మాత్రమే

(c) i, ii, iii మరియు iv

(d) ii, iii మరియు iv మాత్రమే

Correct Choice: (**c**)

130. అమర్త్యసేన్ ఏ ఆర్థిక అంశానికి సంబంధించి అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందాడు ?

(a) అంతర్జాతీయ అర్థశాస్త్రం

(b) సంక్షేమ అర్థశాస్త్రం

(c) భారత ఆర్థిక వ్యవస్థ

(d) పారిశ్రామిక అర్థశాస్త్రం

Correct Choice: (**b**)

131. మానవ అభివృద్ధి సూచికను కొలవడానికి తలసరి స్థూల దేశీయోత్పత్తిని, విద్యారంగంలోని ఉమ్మడి స్థూల విద్యార్థుల నమోదును తీసుకుంటూ కింది వాటిలో దేనిని లెక్కలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

(a) జనాభా రేటు

(b) శిశు మరణాల రేటు

(c) తలసరి ఆహార వినియోగం

(d) సగటు ఆయుర్దాయం

Correct Choice: (**d**)

132. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆదాయ స్థాయి తక్కువగా ఉంటే వినియోగ ప్రవృత్తి అధికంగా ఉంటుంది. దాని పర్యవసానంగా మూలధన కల్పన ఏ విధంగా ఉంటుంది ?

(a) చాలా అధికం

(b) నామమాత్రంగా అధికం

(c) అల్పం

(d) స్థిరం

Correct Choice: (**c**)

133. కింది వాటిలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ఏది అత్యవసర లక్షణంగా ఉంటుంది ?

(a) మూలధన వస్తువులు, వినియోగ వస్తువులు కలిసి ఉండడం.

(b) శ్రమ సాంద్రత, మూలధన సాంద్రత పద్ధతులు కలిసి అమలులో ఉండడం.

(c) పట్టణ, సెమీ – పట్టణ ప్రాంతాలు కలిసి ఉండడం

(d) ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు కలిసి పనిచేయడం.

Correct Choice: (**d**)

134. ' కింది స్థాయి వరకు ప్రభావం' ప్రధానంగా తెలియజేసేది ఏమిటి?

(a) ఆర్థిక వృధి వల్ల కలిగే కొన్ని ప్రయోజనాలు చివరికి పేదలందరికి అందడం

(b) ఆర్థిక వృధిని ప్రభుత్వం నియంత్రించడం.

(c) ఆర్థిక వృధి ప్రయోజనాలు గ్రామీణ పేదలకు చేరడానికి డెలివరీ సిస్టం అవసరం ఉంది.

(d) ఆర్థిక వృధి ప్రయోజనాలు సమాజం మొత్తానికి అందించడం.

Correct Choice: (**a**)

135. పొదుపు నిష్పత్తిని మూలధన ఉత్పత్తి నిష్పత్తితో భాగిస్తే వచ్చేది ఏమిటి ?

(a) స్థూల జాతీయోత్పత్తి వృద్ధి రేటు

(b) తలసరి ఆదాయ వృద్ధి రేటు

(c) జనాభా వృద్ధి రేటు

(d) వ్యయార్హ ఆదాయ వృద్ధి రేటు

Correct Choice: (**a**)

136. వెనుకబడిన దేశాలలో నిరుద్యోగిత కింది రకాలలో దేనిగా ఉంటుంది ?

(a) పట్టణ నిరుద్యోగిత

(b) ప్రచ్ఛన్న నిరుద్యోగిత

(c) బహిరంగ నిరుద్యోగిత

(d) విద్యా యుత నిరుద్యోగిత

Correct Choice: (**b**)

137. శిశు లింగ నిష్పత్తిని కింది వాటిలో దేని ప్రకారం నిర్వహించవచ్చు ?

(a) శూన్యం నుంచి 4 ఏళ్ళ వయస్సు గ్రూప్ గల ప్రతి వెయ్యి మంది బాలికలకు అదే వయస్సు గ్రూప్లో ఉండే బాలుర సంఖ్య.

(b) శూన్యం నుంచి 6 ఏళ్ళ వయస్సు గ్రూప్ గల ప్రతి వెయ్యి మంది బాలికలకు అదే వయస్సు గ్రూప్లో ఉండే బాలుర సంఖ్య.

(c) శూన్యం నుంచి 4 ఏళ్ళ వయస్సు గ్రూప్ గల ప్రతి వెయ్యి మంది బాలురకు అదే వయస్సు గ్రూప్ లో ఉండే బాలికల సంఖ్య.

(d) శూన్యం నుంచి 6 ఏళ్ళ వయస్సు గ్రూప్ గల ప్రతి వెయ్యి మంది బాలురకు అదే వయస్సు గ్రూప్ లో ఉండే బాలికల సంఖ్య.

Correct Choice: (**d**)

138. కింది జతలను గమనించండి.

a. కాలెండర్ సంవత్సరం – జనవరి నుంచి డిసెంబర్

b. విత్త సంవత్సరం – ఏప్రిల్ నుంచి మార్చి

C. ఖరీఫ్ కాలం – అక్టోబర్ నుంచి సెప్టెంబర్

d. విద్యా సంవత్సరం – జూన్ నుంచి మే

పై జతలలో ఏవి సమ ఉజీలుగా ఉన్నాయి (సరిపోయినవి) ?

(a) a,b,&c
(b) b,c&d
(c) c, d&a
(d) d, a&b

Correct Choice: (**d**)

139. కింది వాటిలో జాతీయాదాయాన్ని రాబట్టడానికి కలపవలసిన అంశాలు ఏవి?

a. అన్ని బదలీ చెల్లింపులను కలపడం.

b. ఉత్పత్తి చేసిన అన్ని వస్తుసేవల విలువలను కలపడం.

c. అన్ని ఉత్పత్తి కారకాలకు చేసే అన్ని చెల్లింపులస కలపడం,

d. సృష్టించబడిన అన్ని ఆదాయాలను కలపడం.

(a) a, b&C
(b) b, c&d
(c) c, d&a
(d) d,a&b

Correct Choice: (**b**)

140. 1949 లో భారత ప్రభుత్వంచే స్థాపించబడిన ' జాతీయాదాయ కమిటీ' లో కింది వారిలో సభ్యులు ఎవరు ?

a. ఆచార్య పి.సి. మహలనోబిస్

b. ఆచార్య డి.ఆర్. గాడ్గిల్

c. డా బి.ఆర్. అంబేద్కర్

d. ఆచార్య వి.కె.ఆర్.వి. రావు

(a) a, b&C
(b) b,c&d
(c) c, d&a
(d) d,a&b

Correct Choice: (**d**)

141. భారతదేశంలో జాతీయాదాయాన్ని ప్రధానంగా ఏ పద్ధతుల ద్వారా లెక్కిస్తారు ?

a. ఆదాయ పద్ధతి .

b. ఉత్పత్తి పద్ధతి

c. వ్యయ పద్ధతి

d. వినిమయ పద్ధతి

(a) a&b
(b) b&c
(c) c&d
(d) d&a

Correct Choice: (**a**)

142. 1999-2000 నుంచి 2013-2014 వరకు గల కాలంలో స్థూల దేశీయోత్పత్తిలో ద్వితీయ రంగ వాటాలో ఎటువంటి మార్పు జరిగింది ?

(a) అధిక పెరుగుదల
(b) నామమాత్రపు పెరుగుదల
(c) నామమాత్రపు తగ్గుదకు
(d) అధిక తగ్గుదల

Correct Choice: (**b**)

143. ప్రస్తుత ఏడాదిలోని నికర జాతీయోత్పత్తిని ఆధార సంవత్సరపు ధరల సూచీతో హెచ్చించి ప్రస్తుత సంవత్సరపు ధరల సూచీతో భాగిస్తే ఏమి వస్తుంది ?

(a) తలసరి ఆదాయం
(b) స్థూల జాతీయోత్పత్తి
(c) వాస్తవిక నికర
(d) వాస్తవిక వ్యయార్హ ఆదాయం

Correct Choice: (**c**)

144. జాతీయాదాయంపై గల కింది వివరణలలో ఏది సరైనది ?

(a) జాతీయాదాయంలో అద్దెలు, పన్నులు, పింఛన్లు, సబ్సిడీలు భాగంగా ఉంటాయి.
(b) ప్రభుత్వ రంగ వ్యయం, ఎన్నికల వ్యయం, న్యాయ వ్యము వ్యయం జాతీయాదాయంలో భాగంగా ఉంటాయి.
(c) అద్దెలు, వేతనాలు, వడ్డీలు, లాభాలు జాతీయాదాయంలో భాగంగా ఉంటాయి.
(d) రెండు సార్లు లెక్కించడం, బదిలీ చెల్లింపులు, అప్పులు, దిగుమతులు జాతీయాదాయంలో భాగంగా ఉంటాయి.

Correct Choice: (**c**)

145. రాగ్నార్ నర్క్స్ ప్రకారం వెనుకబడిన చాలా దేశాలు కింది వాటిలో ఏ ప్రధాన సమస్యను ఎదుర్కొంటున్నాయి ?

(a) పేదరిక విషవలయాలు
(b) అధిక డిమాండ్
(c) ఉత్పాదక పెట్టుబడి
(d) ద్వితీయ రంగ ఉత్పత్తుల ఎగుమతి

Correct Choice: (**a**)

146.కింది పంచవర్ష ప్రణాళికలలో 1999-2000 సంవత్సరపు ధరలలో తలసరి ఆదాయ సాలుసరి సగటు వృద్ధి రేటు ఏ ప్రణాళికలో అత్యధికంగా ఉంది ?

(a) 11 వ ప్రణాళిక

(b) 8వ ప్రణాళిక

(c) 7వ ప్రణాళిక

(d) 9ప ప్రణాళిక

Correct Choice: (**a**)

147.స్వాతంత్ర్య అనంతరం భారతదేశంలో జాతీయాదాయాన్ని అంచనా వేస్తున్న సంస్థ (కింది వాటిలో) ఏది ?

(a) నీతి ఆయోగ్

(b) ప్రణాళికా సంఘం

(c) విత్త సంఘం

(d) కేంద్రీయ గణాంక సంస్థ

Correct Choice: (**d**)

148.ఈ కింది ఏ రకమైన పన్నులలో ఆదాయం పెరిగినప్పుడు పన్ను రేటు పెరుగుతుంది ?

a. నైష్పత్తిక పన్ను

b. పురోగామి పన్ను

c. తిరోగామి పన్ను

d. ఆధిక పురోగామి పన్ను

(a) a మరియు b

(b) bమరియు c

(c) c మరియు d

(d) b మరియు d

Correct Choice: (**a**)

149.జాతీయాదాయ వృద్ధి రేటు నుంచి జనాభా వృద్ధి రేటును తీసివేస్తే ఏమి పొందగలం ?

(a) తలసరి ఆదాయ వృద్ధి రేటు

(b) వాస్తవిక ఆదాయ వృద్ధి రేటు

(c) వ్యయార్హ ఆదాయ వృద్ధి రేటు

(d) నికర జాతీయోత్పత్తి వృద్ధి రేటు

Correct Choice: (**a**)

150.ఒక వ్యక్తి ప్రభుత్వానికి తన ఆదాయం నుంచి చెల్లించాల్సిన ప్రత్యక్ష పన్నులను తీసివేయగా మిగిలే వ్యష్టి ఆదాయాన్ని ఏమంటారు ?

(a) వ్యయార్హ ఆదాయం

(b) తలసరి ఆదాయం

(c) వాస్తవిక ఆదాయం

(d) జాతీయ ఆదాయం

Correct Choice: (**a**)